క్లుప్తంగా

శ్యామలాదేవికి నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు



లక్ష్మీపార్వతి నుంచి అవార్డు అందుకుంటున్న శ్యామలాదేవి

దేవరపల్లి: దేవరపల్లి మండలం కృష్ణంపాలెం లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ వయోవృద్ధుల ఆశ్రమం నిర్వాహకురాలు జి. శ్యామలదేవి మహాత్మాగాంధీ నేషనల్ ఎక్స లెన్స్ అవార్డు అందుకున్నారు. గాంధీ జయంతి సందర్భంగా విజయవాడలో ఫిలంత్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు భాషా అకాడమీ ఛైర్పర్సన్ నందమూరి లక్ష్మీపా ర్వతి, అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయ్కుమార్, అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్కుమార్ల నుంచి ఆమె అవార్డును అందుకున్నారు. దశాబ్దకాలం గా కృష్ణంపాలెంలో వయోవృద్ధుల ఆశ్రమం స్థాపించి అనేక మంది అనాథ వృద్ధులను అక్కున చేర్చుకుని శ్యామలాదేవి సేవలు అంది స్తున్నారు. దాతల సహకారంతో ఆశ్రమాన్ని నిర్వ హిస్తూ ప్రజాప్రతినిధులు, అధికారుల మన్నన లను పొందుతున్నారు.

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

పెరవలి: కానూరు వసతి గృహంలో విద్యార్థు లకు సర్పంచ్ భావన మధు పూర్ణ చందు బుధ వారం దుప్పట్లు, స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వినోద్రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు తేజశ్రీ ఎంపిక



నాయుడు తేజశ్రీ

నల్లజర్ల: పుల్లలపాడు జెడ్పీ హైస్కూల్లో తొమ్మిదో తరగతి విద్యా ర్థి నాయుడు తేజశ్రీ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మిం టన్ పోటీలకు ఎంపికై నట్టు ఆ పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు ఎంఎస్ భారతి తెలిపారు. గత నెల 29న తణుకు ఎస్కేఎస్డీ మహిళా కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని తేజశ్రీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైం దన్నారు. బుధవారం పాఠశాలలో తేజశ్రీతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు కేవీ వెంక ట్రావును అందరూ అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు చాగల్లు విద్యార్థిని



రోజప్రవల్లిక

చాగల్లు: స్థానిక జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువు తున్న విద్యార్థిని ఎస్.రో జప్రవల్లిక రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎం పికైనట్టు ప్రధానోపాధ్యా యుడు పి.వీర్రాజు బుధ వారం తెలిపారు. ఇటీవల తాడేపల్లిగూడెం భారతీయ విద్యాభవన్ జరిగిన జిల్లాస్థాయి ఎంపికలో అండర్-14 విభాగంలో వాలీబాల్ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని ఆయన తెలిపారు.

అధికారుల విచారణ

తాళ్లపూడి: వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం ఆయకట్టు రైతులు తాము పడుతున్న ఇబ్బంది లపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం విచారణ చేశారు. ఏపీ ఎస్ఐడీసీ ఏఈ సురేంద్ర, టెక్నికల్ అసిస్టెంట్ ఆనంద్ తది తరులు రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులను వివరణ తీసుకున్నారు. రైతులు శూలా పోశియ్య, పోతిరెడ్డి నాగరాజు, తైలం ప్రసాద్, తైలం బాబ్జి తదితరులు మాట్లాడుతూ పంట కాలువల్లో పూడిక తీయకపోవడంతో నీరు పారక సాగునీరు సక్రమంగా అందడంలేదన్నారు. దీనివల్ల పంటలు ఎండిపోయి నష్టపోతున్నామన్నారు. అధికారుల కు చెప్పినా పట్టించుకోలేదని తెలిపారు.

సీసీ రోడ్డు, డ్రైన్ల నిర్మాణం

చాగల్లు: బ్రాహ్మణగూడెంలో వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కాలనీలో సీసీ రోడ్డు, డ్రైన్లు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. మం డల పరిషత్ నిధులు రూ.6 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్లు నిర్మాణ పనులు చేపట్టినట్టు ఎంపీటీసీ సభ్యులు ప్రత్తిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. హోంమంత్రి తానేటి వనిత, ఎంపీపీ మట్టా వీరాస్వామి సహకారంతో కాలనీలో రోడ్డు, డ్రైన్లు అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు.

ముగ్గురి అరెస్టు

దేవరపల్లి: స్థానిక ఎస్ఈబీ పరిధిలోని గోపాల పురం మండలం నందిగూడెం, బుచ్చియపాలెం గ్రామాల్లో సారా బట్టీలపై దాడులు నిర్వహించి, ముగ్గురిని అరెస్టు చేసినట్టు సీఐ డి.సుధ బుధవారం తెలిపారు. ఈ దాడుల్లో 2820 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 30 లీటర్ల సారా, మూడు అల్యూమినియం గిన్నెలను స్వాధీనం చేసుకున్నట్టు ఆమె తెలిపారు. బుచ్చియపాలెం కు చెందిన పురిబోయిన శ్రీనుబాబు, సంసాని మేనేష్, పోలవరం మండలం ఎల్ఎన్డీ పేటకు చెందిన చిక్కాల సాయిసతీష్ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్టు ఆమె చెప్పారు.

మహిళ అరెస్టు

కొవ్వూరు: పట్టణంలో ఒకటో వార్డు పరిధిలోని రాజీవ్ కాలనీలో అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న చేపల వీరమ్మ అనే మహిళను బుధవారం అరెస్టు చేసి, 18 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు పట్టణ ఎస్సై బి.దుర్గాప్రసాద్ తెలిపారు. నిందుతురాలిని కోర్టులో హాజరు పరిచామన్నారు.

మృత్యు పాశాలు

- ప్రమాదకరంగా జాతీయ రహదారులు
- హైవేలపై తొమ్మిది బ్లాక్ స్పాట్లు గుర్తింపు
- గడచిన నాలుగేళ్లలో 108 ప్రమాదాలు
- 65 మంది మృత్యువాత, 90 మందికి గాయాలు

కొవ్వూరు: జాతీయ రహదారులు మృత్యుపాశా లుగా మారుతున్నాయి. కొన్ని ప్రధాన కూడళ్లు ప్రమాదాలకు నిలయమయ్యాయి. కొవ్వూరు డివి జన్లో హైవేలపై ఇటువంటివి తొమ్మిది ప్రదేశా లను పోలీసు అధికారులు బ్లాక్ స్పాట్స్గా గుర్తిం చారు. డివిజన్ పరిధిలో ప్రధానంగా గుండుగోల ను-కొవ్వూరు-ఎన్హెచ్ 16, ఏలూరు-రావుల పాలెం -ఎన్హెచ్ 216 నేషనల్ హైవేలతో పాటు దేవరపల్లి-ఖమ్మం నేషనల్ హైవే 516లో తొమ్మిది ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నట్టు గుర్తించారు. ప్రధానంగా హైవేలపై 2020 నుంచి వరుసగా నాలుగేళ్లలో డివిజన్లో 108 ప్రమా దాలు సంభవించాయి. వీటిలో 65 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 90 మంది గాయాలపా లయ్యారు.

ప్రమాదాలకు కారణాలు

అతివేగం, మద్యం మత్తులో ఉండి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగు తున్నాయని పోలీసులు చెబుతున్నారు. వాహనాలు మరమ్మతుల కారణంగా నిలిచిపోవడం, అతివేగం , మద్యం సేవించి వాహనాలు నడపడం, స్పీడ్ గన్స్ లేకపోవడం, హైవే పెట్రోలింగ్ కొరవడం వం టి కారణాలు కూడా ప్రమాదాలు పెరగడానికి దారి తీస్తున్నాయి. కొన్ని ప్రధాన కూడళ్లు ప్రమాదాలకు నిలయంగా మారు తున్నాయి. డివిజన్లో కొవ్వూరు రూరల్, పట్టణం, నల్లజర్ల, గోపాలపురం, పెరవలి పోలీసు స్టేషన్ పరిధిలోనే ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. నాలుగేళ్లలో అత్యధికంగా 34 ప్రమాదాలు కొవ్వూరు పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోనే జరి గాయి. నల్లజర్ల స్టేషన్ పరిధిలో 24, పెరవలి స్టేషన్లో పరిధిలో ఇరవై రెండు, కొవ్వూరు రూరల్ స్టేషన్ పరిధిలో 20, గోపాలపురం పరిధిలో 7 ప్రమాదాలు సంభవించాయి.

ప్రమాదాలు జరిగే ప్రదేశాలు

కొవ్వూరు పట్టణ స్టేషన్ పరిధిలో దొమ్మేరులో 15 ప్రమాదాలు సంభవిస్తే వీటిలో పది మంది మృతి చెందగా, ఇద్దరు గాయాలపాలయ్యారు. గామన్ ఇండియా వై జంక్షన్ వద్ద 14 ప్రమాదాలు జరి గాయి. వీటిలో ఆరుగురు మృతి చెందితే 21 మం దికి గాయాలయ్యాయి. రోడ్డు కం రైలు వంతెనపై 15 ప్రమాదాలు జరిగితే 8 మంది మృతి, పన్నెండు మందికి గాయాలయ్యాయి. మొత్తంగా 24 మంది మృత్యువాత పడగా 35 మంది గాయాలతో బయ టపడ్డారు. డివిజన్లో గడచిన నాలుగేళ్ల కాలంలో సంభ వించిన ప్రమాదాలను పరిశీలిస్తే రోడ్డు కం రైలు వంతెనపై అత్యధిక ప్రమాదాలు చోటు చేసు కున్నాయి. ఇక్కడ కొవ్వూరు పట్టణం, రాజమహేం ద్రవరం టూటౌన్ పట్టణ పరిధిలో కలిపి ఏకంగా 31 ప్రమాదాలు సంభవించాయి. కొవ్వూరు రూరల్ స్టేషన్ పరిధిలో కాపవరంలో రాళ్ల మడుగు వంతెన వద్ద, జంక్షన్ వద్ద గరిష్టంగా 20 ప్రమాదాలు సం భవించాయి. ఇక్కడ 17 మంది మృత్యువాత పడితే, 15 గాయాలతో బయటపడ్డారు. నల్లజర్ల మండల పుల్లలపాడులో ఎస్సార్ బంక్ వద్ద 18 ప్రమాదాలు జరిగితే ఏకంగా 15 మంది మృతి చెం దారు. మరో తొమ్మిది మంది గాయాలతో బయటపడ్డారు. పెరవలి స్టేషన్ పరిధిలో ఖండవల్లి సెంటర్లో 11, అనవరప్పాడు జంక్షన్ వద్ద 12 చొప్పున ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అన్నవ రప్పాడు జంక్షన్లో తొమ్మిది మంది మృతి చెందితే, పదిహేడు మందికి గాయాలయ్యాయి. ఖండవల్లిలో నలుగురు మృత్యువాత పడగా 11 మంది గాయా లతో బయటపడ్డారు. గోపాలపురం స్టేషన్ పరి ధిలో ఐదు ప్రమాదాలు సంభవిస్తే ఒకరు మృతి చెందగా మరో ఐదుగురు గాయాలపాలయ్యారు.

2020 నుంచి 2023 వరకు నాలుగేళ్లలో ప్రమాదాల వివరాలు

పోలీస్ స్టేషన్లు	ప్రమాదాల సంఖ్య	మృతుల సంఖ్య	గాయాలైన వారి సంఖ్య
కొవ్వూరు పట్టణం	34	24	35
పెరవలి	23	13	17
కొవ్వూరు రూరల్	20	09	17
గోపాలపురం	07	02	06
నల్లజర్ల	24	17	15
మొత్తం	108	65	90



ఇటీవల కొవ్వూరు-గుండుగోలను హైవేలో బ్లాక్ స్పాట్ను పరిశీలించి అధికారులకు సూచనలిస్తున్న జిల్లా ఎస్పీ జగదీష్.చిత్రంలో డీఎస్పీ వీఎస్ఎన్ వర్మ

ప్రమాదాల నివారణకు చర్యలు

సబ్ డివిజన్లో ప్రమాదాల నివారణకు నాలుగు హైవే పెట్రోలు వాహనాలను ఏర్పాటు చేశాం. ఇటీవల జిల్లా ఎస్పీ బ్లాక్ స్పాట్స్ను పరిశీలించారు. హైవే అధికారులు, రవాణా శాఖల సమన్వ యంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం. బ్లాక్ స్పాట్స్ వద్ద కాట్ ఐస్(రేడియంతో మెరిసి సిగ్నల్స్)ను ఏర్పాటు చేయిస్తాం. స్పీడు నియంత్రణకు స్పీడ్ గన్లు ఏర్పాటుతో పాటు ప్లంబర్ స్ట్రిక్స్ ఏర్పాటు చేయిస్తాం. హైవే పరిధిలో ఉన్న ప్రతి పోలీసు స్టేషన్లోను డ్రంక్ అండ్ డ్రైవ్ విధిగా నిర్వహించే విధంగా ఆదేశాలిచ్చాం. హైవే టోల్గేట్ల వద్ద లారీడ్రైవర్లకు ముఖం కడుక్కోవాడానికి నీటి వసతిని ఏర్పాటు చేయిస్తాం. హైవేలపై మరమ్మతులకు గురైన వాహనాలను ఎప్పటికప్పుడు తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం.

– వీఎస్ఎన్ వర్మ, డీఎస్పీ, కొవ్వూరు

బ్లాక్ స్పాట్లు ఇవే..

- కొవ్వూరు పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో గామన్ ఇండియా బ్రిడ్జి వై జంక్షన్, దొమ్మేరు గ్రామంలోను రోడ్డు కం రైలు వంతెనను అత్యధి కంగా ప్రమాదాలు సంభించే ప్రాంతాలుగా గుర్తించి బ్లాక్ స్పాట్లుగా నిర్ధారించారు.
- పెరవలి పోలీసు స్టేషన్ పరిధిలో ఖండవల్లి జంక్షన్, అన్నవరప్పాడు జంక్షన్
- కొవ్వూరు రూరల్ స్టేషన్ పరిధిలో కాపవరం రాళ్ల మడుగు బ్రిడ్జి జంక్షన్
- గోపాలపురం పరిధిలో కరిచర్లగూడెం సమీ పంలో మాతంగమెట్ట ప్రాంతం
- నల్లజర్ల స్టేషన్ పరిధిలో పుల్లలపాడులో ఎస్సార్ పెట్రోలు బంక్ వద్ద, అనంతపల్లిలో ఎర్రకాలువ వద్ద బ్లాక్ స్పాట్లుగా నిర్ధారించారు.

బంగారు ఆభరణాల చోరీ

కొవ్వూరు: దొమ్మేరులో జాస్తి వెంకట్రావు ఇంట్లో గత నెల 29వ తేదీన రాత్రి చోరీ జరిగింది. రూ.2.50 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, వన్ హెచ్పీ మోటారు చోరీకి గురయ్యాయి. వృద్ధాప్యం దృష్ట్యా తరచూ మూత్ర విసర్జనకి వెళ్లాల్సి రావడంతో రాత్రి పూట తలుపు తెరిచి నిద్రిస్తుండగా తన భార్య మెడలో రెండు పేటల బంగారు గొలుసు, నాలుగు బంగారు గాజులు తీసి తలగడ కింద పెట్టింది. అర్ధరాత్రి మెలకువ రావడంతో వేరొక గదిలోకి వెళ్లి నిద్రపోయి తెల్లవారు తర్వత చూస్తే ఆభరణాలు కనిపించలేదు. చోరీకి గురైనట్లు గుర్తించారు. బయటికి వచ్చి చూడగా ఇంట్లో నీరుతోడుకునే వన్ హెచ్పీ మోటారు కూడా చోరీకి గురైనట్లు వెంకట్రావు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వి.జగదీశ్వరరావు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొవ్వూరు: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్టు పట్టణ ఎస్సై డి.భూషణం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. దొమ్మేరు గ్రామానికి చెందిన కుదరు వెం కట సురేష్(40) ఈనెల మూడో తేదీన కలుపు మం దుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అవివా హితుడైన సురేష్ వైకల్యంతో ఉన్న మేనమామను, చిన్నమ్మ కుతూర్ని పోషిస్తు న్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల కలుపుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బంధువులు కొవ్వూరు ప్రభుత్వ ఆసు పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుప త్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారన్నారు. మేనమామ గార పాటి వీర్రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై భూషణం తెలిపారు.

కలెక్టరు ఆదేశాలు బేఖాతరు!

నల్లజర్ల: జిల్లా కలెక్టరు పంపిన నోటీసును తీసుకోవ డానికి నిరాకరించాడో ప్రబుద్ధుడు. దీనికి సంబంధిం చి వివరాలు ఇలా ఉన్నాయి. పోతవరంలోని వివేకా నంద ఎయిడెడ్ స్కూల్ను ఈ ఏడాది జూన్లో ప్రభుత్వ విద్యాశాఖలో విలీనం చేశారు. అందులో పని చేస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులను ప్రభుత్వ పాఠశా లకు బదిలీ చేశారు. అందులో ఉపాధ్యాయులు జి.నా గేశ్వరావు, బి.సుజాత, కె.సుగుణకుమారి సర్వీసు రికార్డులు యాజమాన్యం ఇవ్వకపోవడంతో స్పందన కార్యక్రమం ద్వారా ఫిర్యాదు చేశారు. వ్యవహారం పోలీసు కేసుల వరకు వెళ్లింది. తదనంతరం నాగేశ్వ రావు, సుజాతల సర్వీసు రికార్డులను పోస్టు ద్వారా ఎంఈఓకు యాజమాన్యం అందజేసింది. మిగిలిన ఉపాధ్యాయిని సుగుణకుమారి సర్వీసు రికార్డు ఇవ్వ లేదు. దీనిపై సుగుణకుమారి పలుమార్లు స్పందన, ఉద్యోగుల స్పందన ద్వారా విద్యాశాఖకు ఫిర్యాదు చేసింది. దీనిపై కరస్పాండెంట్ టీఎస్ఎన్ లక్ష్మికి నోటీ సులు జారీ చేశారు. ఆమె కరస్పాండెంట్ పదవికి రాజీ నామా చేశానని, నావద్ద ఎటువంటి రికార్డు లేదన్నారు. దీంతో విద్యాశాఖ మండల విద్యాశా ధికారి వై.సత్యనారాయణ ద్వారా మేనేజరు వెంకటర త్నంకు బుధవారం నోటీసు పంపారు. దీనిని తీసుకో వడానికి ఆయన నిరాకరించడంతో ఆ నోటీసును ఆయన ఇంటిగోడ మీద అంటించి ఎంఈఓ ఈ వివ రాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- వలంటీర్లు, గృహసారథులకు దిశానిర్దేశం



దేవరపల్లి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

దేవరపల్లి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువె ళ్లాలని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు గ్రామ వలం టీర్లు, గృహసారథులు, గ్రామ సచివాలయ కన్వీ నర్లు, గ్రామ కమిటీ కన్వీనర్లకు సూచించారు. ఎం దుకు ఆంధ్రాకు జగన్ కావాలంటే.. అనే కార్యక్ర మంపై బుధవారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మం డపంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పార్టీ కన్వీనర్ కూచి పూడి సతీష్ అధ్యక్షత వహించగా, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 11 నుంచి నవంబరు 11 వరకు జగనన్న ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి.. కార్యక్రమం గురించి ఆయన వివరించారు. కార్యక్రమం గురించి దిశానిర్దేశం చేశారు. వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ కమిటీ కన్వీనర్లు ఇం టింటికీ వెళ్లి కార్యక్రమం గురించి వివరించి, బుక్లె ట్ను అందజేయాలన్నారు. అనంతరం రాత్రి గ్రామంలోని 15 మంది ముఖ్యనాయకులతో మం డల కన్వీనర్ సమావేశం నిర్వహించి, అక్కడే భో జనం, నిద్ర చేయాలని తెలిపారు. పార్టీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతా యని, అందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడిమి వీర కుమారి, ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యు రాలు పొట్టి స్వర్ణలత, ఏఎంసీ ఛైర్మన్ గన్నమని జనార్దనరావు, రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, సొసైటీ అధ్యక్షులు కవల శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ మహిళా కన్వీనర్ రమాప్రభ, మండల కన్వీనర్ హైమావతి, మండల సేవాదళ్ ఛైర్మన్ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్లలో నీటి సదుపాయం

దేవరపల్లి: గోపాలపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో జగనన్న లే అవుట్లలో నీటి సదుపాయం కల్పించడానికి ప్రభుత్వం 130 బోర్లు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తెలిపారు. దేవరపల్లి మండలం చిన్నాయగూడెం లేఅవుట్లో బోరు నిర్మాణ పనులకు బుధవారం ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఒక్కొక్క బోరుకు సుమారు రూ.6 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు. దేవరపల్లి మండలంలో సంగాయగూడెం, చిన్నాయగూడెం, పల్లంట్ల, గౌరీపట్నం, దేవరపల్లి గ్రామాల్లోని లేఅ వుట్లలో బోర్లు వేస్తున్నారని తెలిపారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ డి. జ్యోతిరాణి, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మేడిబోయిన గంగరాజు, ఎంపీటీసీ నాగమణి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు హస్మత్ ఉన్నీషా, మండల రైతు భరోసా కేంద్రాల సలహా మండలి ఛైర్మన్ రాంబాబు, ఆచం ట సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా ఉందాం

- హోమ్ మంత్రి తానేటి వనిత
- నూతన సచివాలయ భవనం ప్రారంభం
- ఐ.పంగిడిలో గడప గడపకూ మన ప్రభుత్వం



ఐ.పంగిడి గ్రామంలో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: ప్రజా సంక్షేమం కోసమే పరితపించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి అం దరం అండగా ఉందామని రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. బుధవారం రాత్రి ఐ.పంగిడి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం నూతన భవనాన్ని మంత్రి ప్రారం భించారు. సచివాలయం వద్ద శిలాఫలకాన్ని ఆవి ష్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చౌటుపల్లి వీరన్న, సర్పంచ్ గోశాల నాగర్జున, ఉప సర్పంచ్ ఉప్పులూరి వెం కట ఫణికృష్ణారావు, జెడ్పీ వైస్ ఛైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ, వైఎస్ ఎంపీపీ వీరమళ్ల నారాయుడు, ఎం పీటీసీలు కోనాల వాణీ, కామన రత్నాజీ, మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, నాయ కులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి సచివాలయాలు



పెరవలి సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న కమిషనర్ వివేక్ యాదవ్

పెరవలి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే సచివాలయాలు ఏర్పాటు చేసిందని ఏపీ సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ పేర్కొన్నారు. పెరవలి మండలంలో బుధవారం ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పెరవలి సచివా లయంలో రికార్డులు తనిఖీ చేసి సచివాలయం ద్వారా ఎన్ని రకాల సేవలు ప్రజలకు అంది స్తున్నారో సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. అనంతరం మల్లేశ్వరంలో నిర్వహిస్తున్న జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కె.వెంకటేశ్వర రావు, డ్వామా పీడీ జగదాంబ, ప్రత్యేక అధికారి చైతన్య వర్షిణి, తహసీల్దార్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

- రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత
- గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు



కొవ్వూరు శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న హోమ్ మంత్రి తానేటి వనిత



అనంతపల్లిలో మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, నాయకులు



పురుషోత్తపల్లిలో రోగులకు మందులు అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, నాయకులు, వైద్యులు



అన్నదేవరపేటలో జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

కొవ్వూరు: ప్రతి పేదవాడి ఆరోగ్య సమస్యలు గుర్తించి ఉచితంగా ప్రత్యేక వైద్య నిపుణులతో మెరుగైన వైద్య సేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లక్ష్యమని రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. పట్టణంలో మున్సిపల్ కార్యా లయం ప్రాంగణంలోను, చిడిపిలోను నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బుధవారం మంత్రి వనిత ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణం లో 600 మందికి, చిడిపిలో 500 మందికి పరీక్షలు చేసి, మందులు అందించారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ బావన రత్నకుమారి, వైస్ ఛైర్ పర్సన్లు మన్నె పద్మ, గండ్రోతు అంజలీదేవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు పి.సుష్మా, సమీనా ఆలీ, ప్రత్యేక వైద్య నిపుణులు శ్రావణి, విష్ణేశ్వర్, రాజేంద్రబాబు, కవితలతో పాటు మరో ఐదుగురు జనరల్ వైద్యులు వైద్య సేవలందించారు. చిడిపిలో ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, పి.సత్యనారాయణ, శ్రీనివాస్, పేరయ్య, శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

నల్లజర్ల: జగనన్న ఆరోగ్య సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఎమ్మెల్యే తలారివెంకట్రావు అన్నారు. బుధవారం పోతవరం పీహెచ్సీ పరిధిలోని అనంతప ల్లి-2 గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పర్యవేక్షించి, ప్రజలనుద్దేశించి మాట్లాడారు. వైద్య శిబిరంలో అందరికీ వైద్య పరీక్షలు చేసి, మం దులు అందించారు. మొత్తం 452 మంది హాజరు కాగా అందులో 41 మందిని రిఫరల్ ఆసుపత్రులకు సిఫార్సు చేశారు. శిబిరంలో వైద్యులు రాజశేఖర్, సిరా జుద్దీన్, పద్మలత,ఆ ర్.పార్థసారథి, టి.రాంబాబు సేవలు అందించారు. కార్యక్రమంలో తహసీల్దారు కిశోర్కుమార్, నల్లజర్ల సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్, బంక అప్పారావు, ఎంపీటీసీ యడ్ల మార్త, ఉపసర్పంచ్ కలంసత్యనారాయణ పాల్గొన్నారు.

దేవరపల్లి: గ్రామంలోని సచివాలయం పరిధిలోని బీసీ కాలనీలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే తలారి ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ప్రారంభించారు. సర్పం చ్ కడిమి వీరకుమారి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన ఐసీడీఎస్ పౌష్టికాహార స్టాల్స్ను ఆయన సందర్శిం చారు. ఏఎంసీ ఛైర్మన్ గన్నమని జనార్దనరావు, ఎం పీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, సొసైటీ అధ్యక్షులు కవల శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ మండల సేవాదళ్ ఛైర్మన్ మాధవరపు వెంకటేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు దుగ్గిన గం గాధర్, వైద్యాధికారులు సాంబశివరావు, నాగదేవి, హర్షవర్ధన్, జీఎస్ఎల్ వైద్య నిపుణులు కె.శ్రీ రామయ్య, డి.అనిల్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్: పురుషోత్తపల్లి జెడ్పీ హైస్కూలు ఆవరణలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు ముళ్ల పూడి శ్రీనివాస్కుమార్ చౌదరి, సొసైటీ అధ్యక్షుడు సుంకవల్లి శ్రీహరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేలపూడి నాగమణి, ఎంపీటీసీ సభ్యురాలు బి.లక్ష్మీప్రసన్న, ఉపసర్పంచ్ కొండేపాటి సూర్యనారా యణ, ఎంపీడీఓ పి.శామ్యూల్, కార్యదర్శి వైబీటీ సుం దరి, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లపూడి: అన్నదేవరపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్య సిబ్బంది గ్రామస్తు లకు వివిధ రకాల పరీక్షలు చేసి మందులు అంద జేశారు. ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు శిబిరాన్ని పర్యవేక్షించారు. జెడ్పీ వైస్ ఛైర్పర్సన్ పోశిన శ్రీలేఖ, సర్పంచ్ ఎలిపే సుధారాణి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: వడ్లూరు గ్రామ సచివాలయం వద్ద పీహెచ్సీ వైద్యులు డాక్టర్ ఉషాదేవి ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 452 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసి నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, డిప్యూటీ డీఎం హెచ్వో డాక్టర్ సంధ్య, వైఎస్సార్ సీపీ నిడదవోలు నియోజక వర్గ పరిశీలకుడు చిర్ల రాధయ్య సందర్శిం చారు.

పెరవలి: మల్లేశ్వరంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటేశ్వ రరావు పర్యవేక్షిం చారు. శిబిరంలో 646 మందికి పరీక్షలు నిర్వ హించారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం : ఎమ్మెల్యే



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు

నిడదవోలు: ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందు తోందని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్నాయుడు అన్నారు. పట్టణంలోని కాపు కళ్యాణ మం డపంలో బుధవారం నిర్వహించిన జగ నన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ శిబిరంలో 956 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పం పిణీ చేశారు. 26 మందిని మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ పథకానికి సిఫార్సు చేశారు. కార్యక్రమంలో మున్సిప ల్ కమిషనర్ కేవీ పద్మావతి, వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యాధికారులు ఈ.తేజశ్రీ, జి. హేనా, పార్టీ జిల్లా కార్య దర్శి మద్దిపాటి ఫణీంద్ర, కౌన్సిలర్లు ఎస్కే వజీరుద్దీన్, కొత్తపల్లి సుప్రియ, ఎండీ షకీ రాబేగం, పువ్వల రతీదేవి, మానుపాటి లక్ష్మీ, ఆలమూరు భారతి, గోపిరెడ్డి శ్రీని వాస్, నాయకులు ఎస్కే ఛాన్భాషా, ఎండీ ఫయాజ్, ఆలమూరి రాజ, మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య వైద్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.